# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

**బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)**

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.**

**తేది.28-05-2024**

## వి జ్ఞ ప్తి

**డియర్ కామ్రేడ్స్,**

తేది. 24-05-2024న మన సి.ఎం.డి. గారు గుర్తింపు కలిగిన యూనియన్లు / అసోసియేషన్లతో సమావేశం జరిపి కొన్ని ముఖ్య విషయాలు తెలియజేశారు. బి.ఎస్.ఎన్.ఎల్.ను పునరుద్ధరించుట, వర్క్ కల్చర్‌ను మార్చుట, సెల్స్ / డిస్ట్రిబ్యూషన్ విషయాలలో మార్పులు తెచ్చుట, మిగిలియున్న ఉద్యోగులకు (సుమారు 60 వేలు) నైపుణ్యత పెంచుట గూర్చి బి.సి.జి. కన్‌సెల్టెన్సీకు 132 కోట్లు నిధులు ఇచ్చి వారి సలహాలు తీసుకొనే ప్రాముఖ్యత గూర్చి గంటన్నర సేపు వివరణలు ఇచ్చారు. ముఖ్యంగా వారు చెప్పిన దాని ప్రకారము ఇప్పుడున్న పరిస్థితులలో బి.ఎస్.ఎన్.ఎల్. కంపెనీ నడపడానికి 25 వేల ఉద్యోగులు చాలన్నారు. కానీ ఎట్టి పరిస్థితితులలోను 2వ వి.ఆర్.ఎస్. తేమని ఖచ్చితంగా తెలియజేశారు. బి.సి.జి. కన్‌సెల్టెన్సీ వారు ఉద్యోగులను మరియు సంఘ నాయకులను కూడా కలిసి చర్చించి, మూడు నెలల వ్యవధిలో ఒక రిపోర్టు ఇస్తారని చెప్పారు. దాని ప్రకారము మార్పులు చేర్పులు వుండవచ్చును. అవసరమనుకుంటే నైపుణ్యత పెంచడానికి ట్రైనింగులు కూడా ఇస్తారని చెప్పారు. చివరకు మన నాయకులు లేవనెత్తిన 3వ వేజ్ రివిజన్ / పి.ఆర్.సి. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.కు 4జిని ఇచ్చుట గూర్చి అడుగగా పరిశీలనలో యున్నదని చెప్పారు (ఇది గత 3 సం॥ల నుండి వింటున్నాము).

2. పై సమావేశ వివరాలు రకరకాలుగా వచ్చినవి. కానీ సామాన్య ఉద్యోగి అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పుట కష్టమని నా వ్యక్తిగత అభిప్రాయము. బి.ఎస్.ఎన్.ఎల్.లో రెవెన్యూ లేదంటున్న మేనేజ్‌మెంట్ 132 కోట్లు చెల్లించాల్సిన అవసరమేముంది? 4జి లేకుండా రెవెన్యూ పెరుగుట కష్టనమని తెలిసీ కూడా మనల్ని పక్క త్రోవ పట్టించుట ఎంత వరకు సబబుగా వుంటుంది? బి.ఎస్.ఎన్.ఎల్.లో ఆరితేరిన అధికారులు / ఉద్యోగులు ఉన్నారు. వారి సలహాలు పాటిస్తే బాగుండేది కదా? ఇప్పుడు బి.ఎస్.ఎన్.ఎల్.లో ఉన్న పనులన్నీయు ఔట్ సోర్సింగ్ వారి చేతుల్లోకి వెళ్ళినవి. మరియు నైపుణ్యత దేనికో ఆలోచించాలి. గుర్తింపు కలిగిన యూనియన్లతో సమావేశములని చెప్పి గుర్తింపు లేని ఒక యూనియన్‌ను ఈ సమావేశమునకు పిలుచుటలో ప్రత్యేకత ఏమిటి? అదే పద్ధతిలో బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న చిన్నా పెద్దా అనే తేడా లేక అన్ని యూనియన్లను / అసోసియేషన్లను పిలిచి మాట్లాడితే బాగుండేది కదా? దేనికి ఈ పరిపక్షత. చిన్న స్థాయి ఉద్యోగులు స్టాగ్నేషన్ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారు. దానికి పరిష్కారం ఏమని అడిగితే జవాబు ఏమిటి? అందుకే వాస్తవాలు గ్రహించాలని విజ్ఞప్తి. ఇప్పటికైనా కేంద్ర నాయకులు పంతాలకు, పట్టింపులకు పోకుండా 3వ వేజ్ రివిజన్/పి.ఆర్.సి.ని పరిశీలించుటలో చొరవ చూపాలని విజ్ఞప్తి. పై స్థాయి వారు విరామం లేకుండా సమావేశాలు పెట్టడం కన్నా ఫీల్డ్ రియాల్టీని గుర్తించి చర్యలు చేపట్టాలి. అప్పుడే బి.ఎస్.ఎన్.ఎల్. ఈ పోటీ ప్రపంచంలో బ్రతికి బట్టకడుతుందని నా అభిప్రాయము. అప్పుడే బి.ఎస్.ఎన్.ఎల్.కు మేలు జరుగుతుంది. వినియోగదారులకు సేవ చేయడానికి మార్పులు చాలా అవసరము. అది గుర్తించకుండా ఉండుట మంచి పరిణామం కాదు. కావున 4జి ఎంత తొందరగా వస్తే అంత మంచి జరుగుతుంది. అదే విధంగా 2017 నుండి జరగాల్సిన వేజ్ రివిజన్/ పి.ఆర్.సి. పరిష్కారమయితే స్టాగ్నేషన్‌లో కొంత ఊరట కలుగుతుంది, మరియు ఉద్యోగులు కూడా కసితో పనిచేయడానికి ఉపయోగపడగలదని నా అభిప్రాయము. **ఎ. రాజమౌళి, సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్. తెలంగాణ సర్కిల్.**

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**